భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం..

విశాలాంధ్ర-పెదకాకాని : అగ్రిగోల్డ్ బాధితుల 'శంఖారావ దీక్ష' భగ్నం చేయాలనే దురాలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా చేసిన అగ్రిగోల్డ్ బాధితుల ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపగలరా అని జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆగస్టీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు విజయ వాడ వస్తున్న తరుణంలో బస్‌స్టాండ్‌లు, రైల్వేస్టేషన్లో బాధితుల ఫోన్‌లు చెక్ చేసి అగ్రిగోల్డ్ అని కనిపిస్తే వారిని అరెస్ట్ చేసి విజయవాడ పోలీస్ స్టేషన్‌లో పెట్టటం దారుణమన్నారు. అగ్రిగోల్డ్ బాధిత మిత్రులారా! పాలకులకు మన ఓటు సంఖ్యా బలం చూపించవలసిన సమయం దగ్గర పడిందన్నారు. పాలకులారా ఇప్పటికైనా ఆలోచన చేయండి గత ఎన్నికలకు ముందు మీరు మా దీక్షా శిబిరానికి వచ్చి, ఇచ్చిన హామీలు, మీ మేనిఫెస్టోలో పెట్టి, పాదయాత్రలో చెప్పిన హామీల దృష్ట్యా అగ్రిగోల్డ్ బాధితులు మిమ్మల్ని నమ్మి మీకు ఓట్లు వేస్తే, మీరు అధికారంలోకి వచ్చారని మరచిపోయారా? ఇప్పటికైనా ఆలోచించి, మరలా మీరు అధికారంలోకి రావాలంటే, రాబోవు ఎన్నికల్లో అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లు కీలకం కానున్న నేపథ్యంలో మా గోడు మీకు విన్నవించుకోవడానికి ఛలో విజయవాడకి పిలుపు ఇస్తే, మమ్మల్ని అరెస్టులు చేపిస్తారా అంటూ నిలదీశారు. వేల కోట్ల రూపాయలు భారీ ఆర్థిక కుంభకోణం చేసిన అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే కార్లలో దర్జాగా తిరుగుతుంటే, వాళ్ళను పట్టించుకోకుండా, డబ్బులు పోగొట్టుకొని మోసపోయిన మమ్మల్ని అరెస్టులు చేపిస్తారా అని నిలదీశారు. వేల ఏకరాల భూములు మీ దగ్గర ఉన్నాయి. మీరు అనేక సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. మాకు మీరు ఇస్తానన్న డబ్బులు ఉచితంగా ఇవ్వడం లేదు. మేము కష్టపడి కట్టిన డబ్బులతో కంపెనీ కొన్న పొలాలు సుమారు 26 వేల ఎకరాలు ఉన్నాయని, వాటి విలువలు పెరిగియని, వాటిని అమ్మితే అగ్రిగోల్డ్ బాధితులకు వారు కట్టిన దానికి, కట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకూ వాళ్ళు ఇస్తానని చెప్పిన వడ్డీ ప్రకారం లెక్క కట్టి ఇచ్చినా ఇంకా మిగులుతాయని చెప్పారు. చివరి బాధితునికి చివరి పైసా వచ్చే వరకు ఉద్యమం ఆగదని, ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, సొలస వెంకటేశ్వరరావు, జిజ్జూరి సాల్మన్ ఉన్నారు.

అరాచక పాలన నుంచి కాపాడాలని ప్రార్థన

విశాలాంధ్ర-తెనాలి : నారా చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలి ఆయన త్వరగా జైలు నుండి బయటకు వచ్చి ఈ అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలను కాపాలడాలని శుక్రవారం నమాజు అనంతరం తెనాలి, శివాజీచౌక్‌లోని పెద్ద మసీదు వద్ద మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అల్లాకు దువా చేశారు. ఆయన మాట్లాడుతూ దూరదృష్టి, నిజాయితీ, నిబద్ధత, కలిగిన వ్యక్తి నారాచంద్రబాబు నాయుడు అలాంటి వ్యక్తిని కుట్ర కుతంత్రంతో అక్రమ అరెస్ట్ చేసి జైలుకు పంపించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. తనకు ఆరోగ్యం బాగాలేక పోయినా స్వరాజ్ టాకీస్ వద్ద మేము సైతం చంద్రబాబుతో రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద తెలుగుదేశం శ్రేణులతో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీవీయూ పాలక మండలి సభ్యురాలిగా కత్రేణమ్మ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులుగా గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం జడ్పీటీసి దాసరి కత్రేణమ్మ నియమితులైన సందర్భంగా పలువురు వైకాపా నాయకులు, మండల ప్రజలు ఆమె ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రగతి శీల రైతుల కోటాలో ఫిరంగిపురానికి చెందిన కత్రేణమ్మకు రాష్ట్ర పశు వైద్య విశ్వ విద్యాలయం కౌన్సిల్ నుంచి సభ్యురాలుగా అవకాశం కల్పించడం ఎంతో అభినందనీయమని గ్రామ ప్రజలు, నాయకులు జడ్పీటిసిని అభినందించారు.

బస్టాండ్ పరిధిలో బస్సులు పార్క్ చెయొద్దు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ రూల్స్ ప్రకారం మోటారు క్యాబ్‌లు కాకుండా ఇతర కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు బస్‌స్టేషన్ నుంచి మున్సిపల్ సిటీలో 3కిలో మీటర్లు, మున్సిపల్ పట్టణంలో 2కిలో మీటర్లు, ఇతర ప్రదేశాలలో ఒక కిలోమీటరు దూరంలో పార్కు చేయరాదని గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం అన్నారు. కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు టికెట్ బుకింగ్ ఏజెంట్లు తమ కార్యకలాపాలను యధావిధిగా నిర్వహిస్తున్న సమాచారం నేపథ్యంలో మోటార్ వాహన తనిఖీ అధికారులచే ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 8 కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులుపై కేసులు నమోదు చేశారు. అనంతరం గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం మాట్లాడుతూ కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల బుకింగ్ ఏజెంట్లు ఆంధ్రప్రదేశ్ మోటారు వెహికల్ రూల్స్‌ను ఉల్లంఘించి ఆర్టీసీ బస్టాండ్ ముందర పార్క్ చేసినా రూల్ 185లో పేర్కొన్న పర్మిట్ షరతులను ఉల్లంఘించిన పర్మిట్ హోల్డర్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

చంద్రబాబును విడుదల చేయాలి

విశాలాంధ్ర-తాడికొండ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జైలు నుంచి తక్షణమే విడుదల చేయాలని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లో టీడీపీ నాయకులు చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం మూడవ రోజుకు చేరింది. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును జైలుకు పంపటం సరికాదన్నారు. దీక్షకు జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మసీదులో ప్రార్థనలు

విశాలాంధ్ర-తాడికొండ : రాజమండ్రిలో అక్రమ జైలు జీవితం గడుపుతున్న నారా చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని కోరుతూ తాడికొండ పెద్ద మసీదులో ముస్లిం సోదరులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేసుల నుంచి బయటపడాలని ఆకాంక్షించారు. దువా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ కని, షేక్ పర్వేజ్, షేక్ జిలాని, అధిక సంఖ్యలో గ్రామ ముస్లింలు పాల్గొన్నారు.

పాత పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, ఎస్‌విఎస్ కాలనీ ఎక్స్‌టెన్షన్, నేతాజీనగర్, శ్రీ సృజన ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.4బి కాపురస్తులు **(లేటు) బండ్లమూడి వెంకటేశ్వరరావు గారి కుమారుడు బండ్లమూడి రాము కోటేశ్వరరావు (సెల్ : 95400 36226)** అను నేను నా పేరిట గల గడువు ముగిసిన పాత పాస్‌పోర్ట్ నెం.**H3620860** ఒరిజినల్‌ను **ది.03-09-2023**న ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-2 నుండి ఆర్‌టిఓ ఆఫీసు వద్దకు బైక్‌పై ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికినయెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా తాడికొండ మండలం, కంతేరు గ్రామ కాపురస్తుడు **బొమ్మారెడ్డి వెంకటరెడ్డి గారి కుమారుడు బొమ్మారెడ్డి శివరామిరెడ్డి** సంజాయిషీ పొంది తెలియజేయునది:

నా క్లయింటు దగ్గర గుంటూరు జిల్లా పెదకాకాని మండలం, నంబూరు గ్రామ కాపురస్తుడు **షేక్ బాజి షరిఫ్** గారి కుమారుడు **షేక్ సుభాని ది.28-08-2015 రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు)** మాత్రము అప్పుగా తీసుకొని దానికి హామీగా అతను స్వార్జితముగా సంపాదించిన దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిని తనఖా పెట్టి అదే రోజున నా క్లయింటు పేరున ది. **28-08-2015**న రిజిష్టర్డ్ తనఖా దస్తావేజు డాక్యుమెంట్ నెం. **4447/2015**రుగా వ్రాయించి యిచ్చినాడు. ది.**14-09-2023**న నా క్లయింటు మంగళగిరి బస్టాండ్ సెంటరులో ఆ డాక్యుమెంటును ఫోటోస్టాట్ కొరకు తీసుకు వెళుతుండగా ఆ డాక్యుమెంటు ఉన్న సంచి పోయినది. వెంటనే నా క్లయింటు ఆ పరిసరములు అన్నీ వెతికినను కనపడలేదు. కావున యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై తెల్పిన డాక్యుమెంటు ఎవరికైనను దొరికిన యెడల నాక్లయింటుకు గాని, నాకుగాని అందచేయవలెను.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిష్టర్, నంబూరు గ్రామము డి.నెం. 386/1రులో గల చ.గ.248.7ల ఖాళీ నివేశన స్థలము మరియు దానికి **హద్దులు: తూర్పు:** షేక్ ఇస్మాయిల్ గారి స్థలము హద్దు అ.71'.06"లు, **దక్షిణం:** మహమ్మద్ తస్లీమ్ గారి స్థలము హద్దు అ.32'.00"లు, **పడమర:** ఈ స్థలమునకు నడవ హక్కు లేని జాయింటు బజారు హద్దు అ. 69.06"లు, **ఉత్తరం:** పంచాయితీ బజారు హద్దు అ.31.06"లు.

ఆర్.వి.లక్ష్మీదేవి, న్యాయవాది,
మంగళగిరి, సెల్ నెం. 9848690720
మంగళగిరి, తేది. 15-09-2023.

చంద్రబాబు అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామకమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అక్రమాలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకుండా...ఎలాంటి ఆధారాలు లేకుండా ఆనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మంత్రి మండలి తప్పు చేస్తే విచారణ చేసే అధికారం న్యాయస్థానాలకు తప్ప దర్యాప్తు సంస్థలకు ఉండవని రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం పేర్కొనడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కేసు హైకోర్టులో విచారణలో ఉండగా సంబంధిత దర్యాప్తు అధికారి సీఐడీ చీఫ్ సంజయ్, అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి మీడియా సమావేశలను ఏర్పాటు చేయడం మంచి పద్ధతి కాదని, క్రిమినల్ కేసుల విచారణ సమయంలో పోలీసులు మీడియా సమావేశాలను ఏర్పాటు చేయరాదని సుప్రీంకోర్టు కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు, అన్ని రాష్ట్రాల డీజీపీలకు ఆదేశాలు ఇటీవల జారీ చేసిందన్న విషయాన్ని ప్రభుత్వం మరచిపోకూడదని హితవు పలికారు. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకొని ప్రతిపక్షాల నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ పలు ఇబ్బందులకు గురి చేయడాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.

గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక యనమదలలో గల గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు సుమారు 112 మంది రక్తదానం చేశారు. ఈ వేడుకలలో కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకోటయ్య పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : కాకుమాను జోజప్ప మాస్టర్ తల్లి కాకుమాను కిరీటమ్మ జ్ఞాపకార్థం వడ్డేశ్వరం జిల్లా పరిషత్ స్కూల్‌లో 120 మంది విద్యార్థులకు సుమారు రూ.6 వేల విలువైన మ్యాథమెటిక్స్ మెటీరియల్స్‌ని అందజేశారు. జోజప్ప మాట్లాడుతూ స్కూల్లోని 10విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులవ్వాలని అన్నారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పి.బుజ్జి బాబు, వి.రమణమ్మ, ఎం.సుందరరాజు, రామచంద్రారెడ్డి, పి.సుజాత, ఎం.రమాదేవి పాల్గొన్నారు.

'సుమేధ హైస్కూల్'లో ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీ లోని సుమేధ హై స్కూల్ నందు శుక్రవారం ఇంజనీర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన "ప్లానింగ్ ఫర్ సక్సస్" కార్యక్రమంలో ప్రముఖ ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ ఆతుకూరి వీర రాఘవ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఏర్పడినదే ఇంజీనీర్స్ డే అని, ఎందుకు వారి జయంతిని ఇంజీనీర్స్ డే అన్నారు, చేసిన సేవలు, నీటి పారుదల రంగంలో విశ్వేశ్వరయ్య చేసిన ప్రాజెక్టులు, ఆనకట్టలు వారి విశిష్టతలను తెలియజేశారు. ప్రపంచ దేశాలలో భారత దేశ ఖ్యాతిని ఏ విధంగా గుర్తింపు తెచ్చారు. వారు చేసిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదును అందజేసినదన్నారు. అలాగా విద్యార్థులందురు ఈ వయసు నుండే క్రమశిక్షణ తో చదువుకొని ఇంజనీర్‌గా ఎదిగి భారత దేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు తెలియ చేయగలరని అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ రుస్తుంబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన ఆరోగ్యంగా ఉండాలని, అక్రమ కేసుల నుంచి బయటపడి త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుకుంటూ పశ్చిమ టీడీపీ ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర ఆదేశాల మేరకు రుస్తుంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మారుతి నగర్ శివారు తుఫాన్ నగర్ లోని కతిజల్ కుబ్రా నిస్వాన్ అనాధ ఆశ్రమంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుస్తుంబాబు మాట్లాడుతూ చంద్రబాబు పట్ల ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం కావాలనే కక్షతో, తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయించిందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం తథ్యమన్నారు. జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు షేక్ మీరావలి, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి శేఖర్ రషీద్, టిఎన్టియుసి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, పార్టీ నాయకులు మదార్ వలి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాలే ఉన్నత భవిష్యత్‌కు మార్గం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విద్యా సామర్థ్యాలతో ఉన్నత భవిష్యత్ మార్గానికి అవకాశాలని డా. యం.స్వర్ణలతా దేవి అన్నారు. స్థానిక దీనాపూర్ క్యాంపస్ నందు అంబేద్కర్ ఆడిటోరియంలో సెయింట్ జేవియర్ ఫార్మశీ కళాశాల ఆధ్వర్యంలో గత సంవత్సరం బి.ఫార్మశీలో ఉత్తీర్ణులైన వారికి గ్రాడియేషన్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఫార్మశీ కోర్సుల్లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఈ విద్యారంగం ద్వారా సమాజానికి ఎంతో సేవా కార్యక్రమాలు అందించవచ్చన్నారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ ప్రధానోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్ను డైరెక్టర్ డా.విలియం కేరి, రాష్ట్ర ఫార్మశీ కౌన్సిల్ రిజిస్ట్రార్‌లు, కార్ను డైరెక్టర్ కె.మేరి, కార్ను ప్రిన్సిపాల్ డి.రజిని, సెయింట్ జేవియర్ ప్రిన్సిపాల్ డా.జీవన్ మణిబాబు, సెయింట్ జేవియర్ పి.జి.ప్రిన్సిపాల్ డా.పి.యేసుపాదము, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. నోట్: ఈ వార్తకు యాడు ఆబ్లిగేషను ఉంది. ఫోటోతో ప్రచురించగలరు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోటరీక్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ్ వారు 14 మున్సిపల్ స్కూలు విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ శుక్రవారం నిర్వహించారు. రీజనల్ స్పోర్ట్స్ ఇన్‌ఛార్జ్ బాషా, యశస్వి హాస్పిటల్ ఎండీ, ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రసన్నదేవి, జీఎస్టీ కమిషనర్ విల్సన్‌బాబులు ముఖ్య అతిధులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 10 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు బహుమతులు ప్రదానం చేసి మెడల్స్, షీల్ట్స్ అందజేశారు.

టీడీపీ దీక్షకు సంఘీభావం తెలిపిన సీపీఐ, జనసేన

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ టీడీపీ నాయకులు చేస్తున్న రిలే నిరహారదీక్షలు శుక్రవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు సామూహిక రిలే నిరహార దీక్ష చేపట్టారు. 'బాబుతో నేను' పేరుతో దుగ్గిరాల మండల టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్ష నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షను ప్రారంభించారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, జనసేన రాష్ట్ర నాయకులు, వీరమహిళలు, నియోజకవర్గ లీగల్ సెల్ లాయర్లు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు తెలియజేశారు. పలువురు మైనారిటీలు దీక్షా శిబిరం వద్ద ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలో ఉన్న 12 మసీదులలో ముస్లీం మైనార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలంటూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సాయంత్రం నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మహిళ కమీషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారిలు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా బొనబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రసంగించారు. సంఘీభావ దీక్షలో కూర్చున్న వారిలో దుగ్గిరాల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళ అశోక్ యాదవ్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ శివయ్య, సీపీఐ నాయకులు బుర్ల శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు షేక్ నాయబ్ కమాల్, బేతపూడి విజయ్ కుమార్, జనసేన పార్టీ ఐటీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ కోటేష్ బాబు, గుంటూరు జిల్లా కార్యదర్శి రావిరామ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, GUNTUR NARAYANA DURGA S/o. Koteswararao R/o. D.No.65-17-1640, Mugdum Nagar 1st Lane, Suddapalli donka, Old Guntur, Guntur-District-522001. AP. My Name was Mentioned in my Board of Secondary Education Bearing No. 0239783 record as NARAYANA DURGA GUNTURU and my name was mentioned in my Aadhar Card No. 4853 2994 4955 record as GUNTUR NARAYANA DURGA. Therefore I request My Name was GUNTUR NARAYANA DURGA.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, ఏటుకూరు రోడ్డు, దామోదర సంజీవ నగర్, డోరు నెం.20-18-85రు కాపురస్తులు **యేనుగంటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు యేనుగంటి వెంకటరావు (సెల్.9705456444)** అను నేను నా పేరిటకు తాడికొండ సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన లాం గ్రామం నందలి **341** చదరపు గజముల స్థలము యొక్క విక్రయ దస్తావేజు **నెం.5412/2014** ఒరిజినల్‌ను నా ఇంటి వద్ద నుండి లాలాపేట సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గం మధ్యలో పోయినది. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

రాష్ట్ర పండుగగా విశ్వకర్మ భగవాన్ జయంతి నిర్ణయంపై హర్షం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విశ్వబ్రాహ్మణ సంక్షేమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమసంతరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌లో విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ప్రభుత్వం తరఫున నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానాలు ప్రకారము ఆరు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారం చేస్తామని ప్రభుత్వ పక్షాన ఇచ్చిన హామీలో భాగంగా మొట్ట మొదటిది విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు 14వ తేదీ ప్రభుత్వం అధికారికంగా జీవో ఇవ్వటంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, సజ్జల రామకృష్ణారెడ్డికి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రజా ప్రతినిధులకు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నెల 17వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో విజయవాడలో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు అందరూ పూర్ణాహుతి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంగలకుదుటి సుశీల, ప్రధాన కార్యదర్శి అద్దంకి భద్రయ్య, గుంటూరు జిల్లా అధ్యక్షులు శివరామ బ్రహ్మం, కార్యదర్శి కందెపు వెంకటరావు, తిరువల్లూరి వెంకటరమణ, అనురాధ, వసంత, కృష్ణారావు , అత్తలూరి వీర బ్రహ్మాచారి పాల్గొన్నారు.

అమరకళాకారుల సంస్మరణ సభ

విశాలాంధ్ర, తెనాలి : కళారంగానికి ఊపిరిలాదిన నిస్వార్థ కళాకారుడు అలుపెరుగని కళాపరిశోధకుడు, ప్రజానాట్యమండలి జాతీయ నాయకుడు, చలనచిత్ర నటుడు డాక్టర్ మిక్కిలి నేని రాధాకృష్ణమూర్తిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువకులు కళలను పరిరక్షించాలని అరసం నాయకులు కనపర్తి బెన్‌హర్ చెప్పారు. తెనాలి, గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయ సమావేశం హాలులో శుక్రవారం అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, తెనాలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరకళాకారుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభకు గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయకులు దేవరపల్లి నీలాంబ్రం అధ్యక్షత వహించారు. బెన్‌హర్ తన ప్రసంగంలో ప్రజానాట్యమండలి ద్వారా కళారూపాల ఉద్దరణ కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన మహామనిషి మిక్కిలినేని అన్నారు. జాతీయోద్యమం, కమ్యూనిస్టు, యువజనోద్యమాలలో కూడా ఆయన పాల్గొన్నారని చెప్పారు. బొల్లిముంత శివరామకృష్ణ, నేతి పరమేశ్వర శర్మల పిలుపుతో తెనాలిలో ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలుగు నాటకరంగంలో వర్ధిల్లిన 400 మంది కళాకారుల జీవితాలను "నట రత్నలు"గా తెచ్చిన ఘనత మిక్కిలినేనిదన్నారు. అభ్యుదయ రచయితల సంఘంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్నారని చెప్పారు. అధ్యక్షత వహించిన నీలాంబ్రం మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగిన ఇప్టా జాతీయ సభల్లో తనను సత్కరించారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారాలు, తానా వారి జానపద అవార్డు, ఐరోపా, అమెరికా, రష్యా దేశాల్లో అవార్డులు పొందారన్నారు. అంతర్జాతీయ అవార్డు "మిలీనియం" అవార్డు తెలుగు నాట గర్వ కారణం అన్నారు. సినీ, నాటక రంగ నటి వాల్మీకి విజయలక్ష్మి మాట్లాడుతూ మద్రాసు సినీరంగంలో కూడా "ఇప్టా" ఏర్పాటు చేసి, తెలుగు, తమిళులను చేర్చి వందలాది ప్రదర్శనలిచ్చారన్నారు. కళాప్రపూర్ణ, కళాప్రవీణ లాంటి అవార్డులు రివార్డులు దేశవ్యాప్తంగా అందుకున్నారని చెప్పారు. బంగారు పతకాలను కూడా స్వీకరించిన మహోన్నతులుగా పేర్కొన్నారు. ఆడవారు బయటకు రాని రోజుల్లో తన భార్య సీతారావమ్మను "మా భూమి" నాటకంలో నటింపజేశారన్నారు. సభాప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొల్లిముంత కృష్ణ, శ్రీకాంత్, నాగమణి, శ్రీదేవి పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

బాపయ్య చౌదరి సేవలు శ్లాఘనీయం

విశాలాంధ్ర-గుంటూరు : 1975-76లో గోరంట్ల పరంధామయ్య అధ్యక్షులుగా ఏర్పడిన ఏపీ కాటన్ అసోసియేషన్‌కు వ్యవస్థాపక కార్యదర్శిగా పనిచేసిన కె.బాపయ్య చౌదరి కీర్తిశేషులు అవడం కాటన్ అసోసియేషన్ వ్యాపారవేత్తలకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచలి శివాజీ అన్నారు. స్థానిక లక్ష్మీపురం కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఇటీవల మరణించిన కీర్తిశేషులు బాపయ్య చౌదరి చిత్రపటానికి కాటన్ అసోసియేషన్ సభ్యులు నగర ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివాజీ మాట్లాడుతూ జిల్లాలో కాటన్, పొగాకు, మిర్చి తదితర వాణిజ్య పంటల రైతుల సమస్యలను రాజ్యసభలో వినిపించి పరిష్కారానికి తన వంతు కృషి చేశారని అన్నారు. బాపయ్య చౌదరి మంచి స్నేహపాత్రుడని చెప్పారు. కాటన్ జిన్నింగ్ మిల్లులు, స్పిన్నింగ్ మిల్లులు జిల్లాలో ఏర్పాటు కావడంలో చౌదరి చేసిన కృషి అసాధారణమని కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పెరవల్లి రాఘవరావు, కార్యదర్శి కొరపాటి రామారావు, మాజీ అధ్యక్షులు గోరంట్ల పున్నయ్యచౌదరి, చుక్కపల్లి రమేష్, డైరెక్టర్లు, పలువురు కాటన్ ట్రేడర్స్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా స్థానిక అంబేద్కర్ నగర్ 1వ లైనులో 57వ వార్డు కార్పొరేటర్ పఠాన్ రిహానతో కలిసి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా శుక్రవారం శంఖుస్థాపన చేశారు. 3వ వార్డులో కొత్తగా మంజూరైన వంద పెన్షన్లను స్థానిక కార్పొరేటర్ పోలవరపు జ్యోతి, వెంకటేశ్వరరావులతో కలసి నూరి ఫాతిమా లబ్దిదారులకు అందజేశారు. వార్డు ప్రెసిడెంట్ నూర్ ఖాన్, వైసీపీ నాయకులు రాజేష్, సేతుబాబు, నెల్సన్, తోట ఆంజనేయులు, మహేష్, స్వర్ణ, బ్రహ్మనాయుడు, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులందరూ క్రియేటర్సే..

విశాలాంధ్ర-గుంటూరు : ఇంజినీరింగ్ విద్యార్థులందరూ క్రియేటర్సేనని బెంగుళూరులోని యూఆర్ రావ్ సాటిలైట్ సెంటర్, ఇస్రో ఆర్ అండ్ క్యూఏ మెకానికల్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ హెడ్ మహేందర్ పాల్ సింగ్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం ప్రఖ్యాత ఇంజినీరు, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహేందర్ పాల్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో ప్రయోగాలు చేయడం వలన సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజినీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చున్నారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో డాక్టర్ అనిల్‌కుమార్ టెంటు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వారికొచ్చే ఆలోచనలలో ఒక్కటైనా ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు చేసే ఇంజినీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఎప్పటికీ ఉంటుందన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

విశాలాంధ్ర-తెనాలి : నన్నపనేని వెంకట్రావు కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజునే ఇంజనీర్స్‌డేగా జరుపుకుంటామన్నారు. నేటితరం యువత ఇంజనీరింగ్ యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని వారి వారి నైపుణ్యాలను సాంకేతికత సహాయంతో వృద్ధ చేసు కుంటూ ప్రముఖ పారిశ్రామిక రంగాల్లో తమ వంతు కృషి చేస్తూ అభివృద్ధిలోకి రావాలంటూ ఆకాంక్షించారు. విద్యార్థులు ఆక్టివిటీ సెంటర్ ద్వారా పలురకాల సాంకేతిక కార్యక్రమాలను దృశ్యరూపంలో ప్రదర్శించి విశ్వేశ్వరయ్యకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, విబిఎన్ అజయ్, కె.ఎస్.గురురాజ్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా?: కత్తెర

విశాలాంధ్ర-తాడికొండ : ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిడుముక్కల గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గ్రామ దళితవాడలోని నూతక్కి పేరమ్మ, దావల యోహానమ్మ, నందూరి దేవరాణి కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వ పథకాల గురించి ఆరా తీశారు. గ్రామంలో వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి. వైద్యులు అందుబాటులో ఉంటున్నారా ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటూ వాకబ్ చేశారు. ఈ నెల 30న గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే అక్కడ చూయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సమస్యలపై వాకప్ చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అత్తోట దీప్తి, తహశీల్థార్ ఫణీంద్ర, సర్పంచ్ మాదాసు రత్నకుమారి, యేసురత్నం, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఆరోగ్య సురక్ష ప్రభుత్వ ఆశయం



విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రతి ఇంటికి ఆరోగ్య రక్షణ కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని తహశీల్దార్ డి.పద్మనాభుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొనుగుపాడు గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబంలో ఆరోగ్య పిరిస్థితులను అడిగి తెలుసుకొని కర పత్రాలను అందజేశారు. ఆరోగ్యం, వైద్యం అందరి అవసరంగా అవగాహన కల్పించారు. జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తహశీల్దార్ కోరారు. ఎంపిడిఓ దాసరి అనురాధ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ఇంటి వద్దకే ప్రభుత్వం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం సంతోషదాయకమన్నారు. పేదల జీవిత కాలాన్ని పెంచేందుకు సీఎం కల్పించారని ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇవోపిఆర్డి యం.నిర్మల లక్ష్మీ కుమారి, హెల్త్ సూపర్‌వైజర్ రెహమాన్, హెచ్.వి. ఖాజాబీ, ఐసిడియస్ సూపర్‌వైజర్ హేమలత, గ్రామ ఇన్‌చార్జి సెక్రటరి గజేంద్రనాథ్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు

విశాలాంధ్ర-శావల్యాపురం : స్థానిక జడ్పీ పాఠశాలలో స్కూల్ గేమ్స్ మండల స్థాయి ఎంపిక పోటీలను మండల రెండవ ఎంఈవో లలిత కుమారి శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని ఐదు జడ్పీ పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులు ఈ ఎంపికలలో పాల్గొన్నారు. అండర్-14, 17 విభాగాలలో మొదటి రోజు వాలీబాల్, కబడి, బ్యాడ్మింటన్, త్రోబాల్, కోకో, టెన్నికాయిట్, యోగ క్రీడలకు గాను బాలురు, బాలికల జట్లను ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ కన్వీనర్ రాగుల రాధాకృష్ణమూర్తి తెలిపారు. రెండవ రోజు శనివారం వేల్పూరు జడ్పీ పాఠశాలలో అండర్ 14, 17లలో బాలబాలికలు అథ్లెటిక్స్ నిర్వహిస్తామని తెలిపారు. హెచ్ఎం విజయలక్ష్మి, పీడీలు రాజేష్, మణి, ఉపాధ్యాయులు బీవీ నాగేశ్వరరావు, శ్రీనివాసరాజు, భువనేశ్వరి, నిర్మల, విమల, ఆదాం ఖాన్, అబ్దుల్లా, రవి, సుబాష్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ దీక్షలు భగ్నం చేసేందుకు కుట్ర..

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం వద్ద టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం మూడోరోజుకు చేరాయి. ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు మోపుతున్న రాష్ట్ర చర్యలను ప్రజల్లోకి శాంతియుతంగా తీసుకెళుతున్నారు. వైసిపి అరాచక పాలన, అక్రమాలను ప్రశ్నిస్తుంటే దౌర్జన్యంగా దీక్ష లను అడ్డుకునే కుట్ర దుర్మార్గం అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి శ్రేణులు ఉత్సాహాన్ని రెట్టింపు చేసి పోరాటం చేస్తున్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును అడ్డుకునేందుకు కుట్ర పూనారు. శుక్రవారం ఏకకాలంలో వినుకొండ పోలీసులు జీవీ ఆంజనేయులు ఇంటి వద్దకు, శివయ్య స్తూపం వద్ద దీక్ష శిబిరం వద్ద రెండు దళాలుగా చుట్టుముట్టారు. జీవీని ఇంట్లో నిర్బంధించే ప్రయత్నం చేయగా ముందుగా పోలీస్ ఆగడాలను గ్రహించి ద్విచక్ర వాహనంపై దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు.

మెట్ట పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ ప్రణాళికలను అమలు చేసి రైతులు సాగు చేయాల్సిన పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఏడాది పంటలకు సాగునీరు అందుతుందన్న ఆశలు రైతులలో సన్నగిల్లాయని, కాలానుగుణంగా వర్షాధార పంటలు ఏవి సాగు చేయాలో తెలియక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, దీనిపై ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి వ్యవసాయ ప్రణాళికలు రూపొందించలేదన్నారు. వర్షాధార పంటలపై ప్రభుత్వం మండల, గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులు సూచించిన పంటలకు అనుగుణంగా రైతుభరోసా కేంద్రాలలో అన్ని రకాలు విత్తనాలు, ఎరువులను రాయితీలపై అందించాలన్నారు. అధికారులు స్పందించి గ్రీన్అంబాసిడర్లకు వేతనాలు సజావుగా అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వైసీపీ నాయకులు ముండ్లమూరి అనిల్ కుమార్, కాపూరి మాబుసుభానయ్య పాల్గొన్నారు.

బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు..

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఈ అక్రమ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని వినుకొండ పట్టణంలోని మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో జామియా మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు (దువా) కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మైనారిటీ సోదరులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్లీ జగన్, బొల్లా గెలవాలని ప్రార్థనలు

విశాలాంధ్ర-వినుకొండ: రాబోయే ఎన్నికలలో కూడా మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఉండాలని, అలాగే మన వినుకొండ నియోజకవర్గంలో బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా గెలుపొందాలని వినుకొండ పట్టణంలోని జామీయ మసీదు (పెద్ద మసీదు) నందు శుక్రవారం జరిగిన నమాజు అనంతరం ముస్లిం మత పెద్దలు మరియు పట్టణ ముస్లిం మైనారిటీ నాయకులు దువా చేశారు.

టీడీపీ దీక్షలకు సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మాజీ సీఎం, ప్రతి పక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమమని, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. ఆయన అక్రమ అరెస్టును ఖండిస్తూ 'మేము సైతం బాబు గారికి తోడు' అనే నినాదంతో స్థానిక టీడీపీ శ్రేణులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆమె శుక్రవారం సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత కంపెనీ లెక్కలను పరిశీలించకుండా కనీసం ఎఫ్ఐఆర్‌లో పేరు కూడా లేని చంద్రబాబును అరెస్టు చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వం అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, సీమెన్స్ కంపెనీల ప్రతినిధులు, ఆర్థిక నిపుణులు అక్కడ ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని చెబుతున్నార న్నారు. ముఖ్యమంత్రి జగన్ కక్ష సాధింపు ధోరణికి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అద్దం పడుతోందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి లలితకుమారి, నాయకులు చంద్ర కొండలరావు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్రంలో కనీస నిరసన తెలిపే హక్కును సైతం ప్రభుత్వం కాలరాస్తుందని, పౌర హక్కులకు భంగం కలిగేలా ప్రభుత్వ తీరు ఉందని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని ధ్వజమెత్తారు. శుక్రవారం విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావంకు వెళ్లకుండా పోలీసులు నోటీసులు అందజేయటం, ముందస్తు అరెస్టులు చేయడం, విజయవాడలో బాధితుల శంఖారావం జరిగే ప్రదేశాన్ని పోలీసులతో నింపటం పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు నిరంకుశ ప్రభుత్వ లక్షణాలతో నిండి ఉన్నాయని తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితుల ఆర్తనాదాలు సీఎం జగన్ చెవికి చేరడం లేదా అని ప్రశ్నించారు. ఆరు మాసాల్లో ఇరవై లక్షల మందికి రూ.3986 కోట్లు వడ్డీతో సహా చెల్లిస్తామని జగన్ హామీ ఇచ్చారని.. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా ఇంతవరకు స్పందన లేదని విమర్శించారు. కేవలం రూ.906 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. అగ్రిగోల్డ్ బాధితులు అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. చంద్రబాబు నాడు మూడు లక్షలు ఇస్తానంటే.. జగన్ పది లక్షలు పూలల్లో పెట్టి ఇస్తానన్నారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీల వర్షం కురిపించి.. ఇప్పుడు మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రబాబు అరెస్టుపై రాష్ట్ర ప్రజలు ఉద్యమిస్తున్నారు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ వెంటనే జైలు నుండి విడుదల చేయాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నేపథ్యంలో దీక్షలను కూడా భగ్నం చేసేందుకు వైసీపీ ప్రభుత్వం బరితెగించిందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం దీక్ష శిబిరంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు కార్యకర్తలు ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ప్రతిపక్ష పార్టీలపై రాక్షసంగా వ్యవహరిస్తున్న వైసీ ప్రభుత్వాన్ని దుయ్యబడుతూ నేతలు ఆగ్రహావేశాలతో ప్రసంగించారు. దీక్షా శిబిరంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొనడంతో పోలీసులు ప్రభుత్వ ఆదేశాలతో శిబిరాన్ని భగ్నం చేసేందుకు ఆ ప్రాంతాన్ని చేరుకున్నారు. ఒక దశలో శిబిరం వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నాయకులు కార్యకర్తలు ప్రతిఘటించడంతో పోలీసులు వెనుతిరిగారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాక్షసంగా వ్యవహరిస్తూ వ్యవస్థలన్నింటిని తమ గుప్పెట్లో పెట్టుకొని. నిర్బంధాలు కొనసాగిస్తున్నదన్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టిన. భయపడేది లేదని ప్రజల్లో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తున్నదని అన్నారు. తల్లిని చెల్లిని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏ న్యాయం చేస్తాడన్నారు. టిడిపి, జనసేన పొత్తుపై అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని జీవీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మానకొండ శివప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల శెట్టి బాలయ్య, సీనియర్ నాయకులు రాపర్లజగ్గారావు, గన్నమనేని వెంకయ్య, ఆయినాల కోటేశ్వరావు, నర్రా కిషోర్, బెల్లం కొండ సైదులు, సుబ్బయ్య, సుబ్బారాయుడు, సర్పంచ్ లు నందిగాం అక్కరావు, శ్రీనివాసరావు, బైలాడుగు రామయ్య, కలగని ప్రసాద్, మీసాల ప్రసాద్, తూమాటి రమకోటేశ్వరావు, వీరాంజనేయులు, యలవర్తి వీరాంజనేయులు, మహిళ అధ్యక్షులు రాజేశ్వరి, గడిపుడి వేణు, అబ్బూరి శ్రీను, గంట ఆంజనేయులు, ప్రసాద్, దండే కోటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాదులు ఎస్.రమకోటేశ్వరారావు, పి.సైదరవు, ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరవు, ఉపాధ్యాయ సంఘ నేత జి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే యువజనోత్సవాలు

విశాలాంధ్ర-నరసరావుపేట: యువతలో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకు యువజనోత్స వాలు తోడ్పడుతాయని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. నరసరావుపేట లోని భువన చంద్ర టౌను హాలులో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యువజనోత్సవాలు-2023 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యం నిగూడమై ఉంటుందని, దానిని వెలికి తీసేందుకు ఇలాంటి వేదికలు ఉపయోగపడతాయన్నారు. డ్యాన్స్ ద్వారా ఒక క్రమ శిక్షణ అలవాడుతుందన్నారు. కొంతమందికి ఫోక్ డ్యాన్స్, మరికొంతమందికి శాస్త్రీయ నృత్యం, గానం వంటి వాటిపై మక్కువ ఉంటుందన్నారు. చాలామందికి చాల నైపుణ్యాలు ఉంటాయి వాటిని వెలికి తీయడానికే ఇటువంటి కార్యక్రమాలు అని కొనియాడారు. ఈ సందర్భంగా చదువు-సంధ్య అనే నానుడిని విశదీకరించారు. తనకు రీడింగ్ మైతాలజీ, తెలుగు బావ కవిత్వం, షార్ట్ స్టోరీలు రాయడం అలవాటన్నారు. ఈ కార్యక్రమములో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, స్టెప్ సి.ఈ.ఓ పల్లవి, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమములో టౌన్ హాలులో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్సన, డి.ఆర్.డి.ఎ, చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రారంభించి తిలకించారు. ఈ సందర్భంగా శంకర భారతి పురం విద్యార్థులు పల్నాడు జిల్లా పాటపై చేసిన నృత్యం ఆహుతులను అలరించాయి.

పులిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గురజాల : మండలంలోని పులిపాడు గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ గత నాలుగున్నర సంవత్సరాలలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది మెరుగైన విద్యను అందించేందుకు జగన్న ప్రభుత్వంలో చేస్తున్న కృషి, గురజాల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ తదితర అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతిఒక్కరితో మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారా లేదా అని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు రూ.2 కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని, సుమారు రూ.80 లక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఒక్క పులిపాడు గ్రామంలోనే 600 ఇళ్ల పట్టాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని, పేదవాడు సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.2 లక్షలు ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన మళ్లీ జగనన్నని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని అందుకు ప్రతిఒక్కరు ఒక సైనికుడై పని చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎనుముల మురళీధర్‌రెడ్డి, కొమ్మినేని రవిశంకర్, గాంధీ పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సూచనలతో శుక్రవారం జుమా నమాజ్ తర్వాత పిడుగు రాళ్లలోని పలు మసీదులలో అక్రమంగా అరెస్టు అయిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేరోపరణల నుంచి కడిగిన ముత్యం వలె త్వరగా బయటికి రావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారని పల్నాడు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ తెలియజేశారు. బాబుకే సాత్ హమ్-హమ్ సబ్-బాబు కేలియే హమారీ దువా అంటూ ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించి చంద్రబాబునాయుడు ఆ అల్లాహ్ దయవలన త్వరగా బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక దువా కార్యక్రమం అడితిల సెంటర్లోని హబీబియా మసీదులో, లెనిన్ నగర్‌లోని అక్సా మసీదులలో చేపట్టారు. మౌలానా అబ్దుల్ కరీం దువా చేయగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, పిడుగురాళ్ల పట్టణ మైనార్టీ అధ్యక్షులు టీడీపీ మస్తాన్‌వలి, పిడుగురాళ్ల పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సైదా, నియోజకవర్గ మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు షేక్ ఫరీద్ మేస్త్రి, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ షబ్బీర్, వాచర్ బుడే, అబ్దుల్ గని, కరాలపాడు జానీ, షేక్ జమాల్, మోమిన్ గని, షేక్ షఫీ, సైదా, గ్యాస్ జిలాని, పఠాన్ ఖాసింసా, కొట్టు బాషా, షేక్ ఇమ్రాన్, అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

విశాలాంధ్ర-పెదకూరపాడు: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తలపెట్టిన చలో విజయవాడ అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం దీక్ష కార్యక్రమానికి తరలి వెళ్లే సీపీఐ నేతలకు, అగ్రిగోల్డ్ బాధితులకు ముందస్తుగా పోలీసులు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ దుర్మార్గ చర్య అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేంతవరకు సీపీఐ అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటుందని ఆయన అన్నారు.

నేడు వేల్పూరులో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని వేల్పూరు గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలను శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ గంటవారిపాలెం నుంచి వేల్పూరుకు వెళ్ళే మార్గంలో జాతీయ రహదారి ప్రక్కన రూ.4 లక్షలతో నిర్మించిన బస్‌షెల్టర్, వేల్పూరు కాలువకట్టపై గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డులను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు. జల్జీవన్ మిషన్ ద్వారా అన్నవరప్పాడు మేజరు నుంచి తాగునీటి చెరువుకు పైప్ లైన్, ఓవర్‌హెడ్ ట్యాంక్, ఇంటింటికీ కొళాయి తదితర పనులకు ప్రభుత్వం రూ.1.81 కోట్లు నిధులు మంజూరు చేసిందని, ఆయా పనులకు ఎంపీ, ఎమ్మెల్యేలు సంయుక్తంగా శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్నకు చెబుదాం లక్ష్యం

విశాలాంధ్ర-రొంపిచర్ల : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం లక్ష్యమని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం పేరు మార్చి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రవేశపెట్టటం జరిగిందని అన్నారు. జిల్లాలో 28 మండలాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువలో ఉండే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టటం జరుగుతుందని అన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను బియాండ్ ఎస్ఎల్ఏ వరకు రాకుండా చూడాలని అన్నారు.

శంఖారావంకు వెళ్లకుండా నోటీసులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయటానికి కూడా ప్రభుత్వం అవకాశం ఇవ్వకుండా నిరంకుశంగా వ్యవహరిస్తుందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మంత్రూ నాయక్ అన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావంకు వెళ్లకుండా పోలీసులు నోటీ సులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రునాయక్ మాట్లాడుతూ చట్టబద్దంగా నిరసన వ్యక్తం చేసే అవకాశం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక, మానసిక ఒత్తిడులకు గురవుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే డిపాజిట్లను ఇప్పించి సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయుష్ వైద్యాధికారి ఆర్.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ములకలూరులో గల ఆయుష్ వైద్యశాలలో శుక్రవారం ఆయుష్ హెల్త్ వెల్నెస్ సెంటర్ల మరమ్మతుల నిమిత్తం రూ.3.50 లక్షలు మంజూరైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలం దరికి నాణ్యమైన మెరుగైన సకల వైద్య సౌకర్యాలను అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకంలో రాష్ట్రంలో గల అన్ని ఆయుష్ హెల్త్ వెల్నెస్ సెంటర్లను రూపురేఖలు మారుస్తుందని అన్నారు.

కృష్ణా జలాశయంలో చేపపిల్లల విడుదల

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో 20.89 లక్షల చేప పిల్లలను జిల్లా మత్స్య శాఖ అధికారి ఎస్.సంజీవ రావు ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ కె.సాయి మార్కొండ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మత్స్య శాఖపై ఆధారపడి జీవిస్తున్న స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి చేప పిల్లల విడుదల ఉపయోగకరం అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటివరకు లక్షలాది చేప పిల్లలను కృష్ణా జలాశయంలో విడుదల చేసినట్లు తెలిపారు. మత్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. చేపల పెంపకంలో ఏపీ ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్యకారుల సంఘం అధ్యక్షుడు కారే ముసలయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ జగదీష్ రెడ్డి, నాగార్జునసాగర్ మత్స్య శాఖ అభివృద్ధి అధికారి టీవీఏ శ్రీనివాసరావు, విజయపురిసౌత్ ఎస్ఐ అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకుడు శ్రీను, గంగరాజు, పూరి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : అక్రమ కేసులకు భయపడేది లేదని మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శుక్రవారం మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని దెబ్బతీసేందుకు జగన్‌మోహన్ రెడ్డి అక్ర మంగా చంద్రబాబుపై కేసులు బనాయించి జైలుకు పంపించారన్నారు. టీడీపీకి జనసేన, సీపీఐ తదితర పార్టీలు మద్దతు పలకడం హర్షణీయం అన్నారు. సీఎం అసమర్థతను, అక్రమాలను ప్రశ్నిస్తుండటంతో చంద్ర బాబును అక్రమంగా అరెస్టు చేసారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దారునాయక్, కుర్రి శివారెడ్డి, నేరేటి వీరస్వామి యాదవ్, సాతులూరి కుమార్, మున్నా రాంబాబు, విజయపురిసౌత్ జనసేన అధ్యక్షుడు రాహుల్, సీపీఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఏజెంట్‌కు పోలీసుల నోటీసు

విశాలాంధ్ర-దుర్గి : అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నా డు జిల్లా జనరల్ సెక్రెటరీ వద్దె మధుసూదనరావుని గురు వారం రాత్రి 12.15 గంటలకు పోలీసులు మఫ్టీలో వారికి ఇంటికి వచ్చి తనను దుర్గి పోలీస్‌స్టేషన్‌కు తీసుకునివెళ్లారని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగే 'చలో విజయవాడ అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం దీక్ష'కు వెళ్లకూడదని పోలీస్ స్టేషన్‌లో నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అగ్రిగోల్డ్ బాధితుల మీద తీసుకునే ఉత్సాహం బదులు, అదే శ్రద్ధ దేశంలో 32 లక్షల కుటుంబాల ఆర్థిక కుంభకోణం చేసిన నేరగాళ్ళు అగ్రిగోల్డ్ యాజమాన్యం మీద చర్యలు తీసుకొని ఉంటే బాగుండేదని, అగ్రిగోల్డ్ సంస్థ వేల కోట్ల ఆస్తు లను జప్తు చేసి, అమ్మి అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని, బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గురజాల వారి కోర్టునందు

O.S. 31/2016

బిట్వీన్ :

పెమ్మసాని అర్జునరావు ...పిటిషనర్/వాది

మరియు

చల్లగుండ్ల నాగేశ్వరరావు వగైరా ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,

R-6 : చల్లగుండ్ల పాండురంగారావు తండ్రి రాఘవరావు, హిందూ, 27 సంవత్సరములు, C/o. చల్లగుండ్ల నాగేశ్వరరావు, H.No.: 11-109/1, కల్లం వారి వీధి, గురజాల టౌన్ మరియు మండలం.

పై నంబరు దావాలోని 2వ ప్రతివాది చల్లగుండ్ల రాఘవరావు మరణించిన దరిమిలా వారి వారసులను దావాలో ప్రతివాదులుగా చేర్చుటకు గాను I.A. 46/2020(sec.5 లిమిటేషన్ యాక్ట్), I.A.47/2020,(అబేట్ మెంట్ పిటీషన్), I.A. 48/2020(or. 22.R.9c.pc) పిటీషన్లను దాఖలు చేసిన దరిమిలా 2వ ప్రతివాది కుమారులైన మీకు కోర్టు వారు నోటీసులు జారీ చేయుటకు ఎన్నిమార్లు ఆర్డర్ వేసిననూ మీరు తీసుకోనందున పత్రికా ముఖమున తెలియజేయునది ఏమనగా, ది.25-9-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా వకీల్ గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయనియెడల మీ పరోక్షమందు పైన తెలిపిన I.A.లు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా ది.25-9-2023.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

చల్లా రామిరెడ్డి
వాది తరపు న్యాయవాది
గురజాల. సెల్ నెం : 9441409796.

పాల దిగుబడులు పెంపునకు ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : ఏపీలో జగనన్న ప్రభుత్వం వివిధ పథకాల అమలు ద్వారా పాల దిగుబడులను పెంచేందుకు కృషి చేస్తున్నదని అందుకోసం పాడి రైతును అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎంపీపీ బత్తి రాములు అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న జగనన్న పాలవెల్లువ మహిళా పాడి రైతులకు రుణమేళా కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని మన్నేపల్లి తండా, గండిగనుమల, రావులాపురం గ్రామాల్లోని సచివాలయ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బత్తి రాములు హాజరై మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ అమూల్ ప్రాజెక్టు గ్రామీణ ప్రాంత ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే ప్రాజెక్టు అని, ప్రైవేట్ డెయిరీల ఇష్టారాజ్యంతో ఇన్నేళ్లూ తీవ్రంగా నష్టపోయిన పాడి రైతులకు 'అమూల్' రాకతో సాంత్వన లభిస్తోందన్నారు. పాడి రైతుల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పాడి గేదలు ఆవులకు సొసైటీ ద్వారా రుణాలను అందించే కార్యక్రమాన్ని జగనన్న ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ పథకంలో రైతులకు లక్షలోపు రుణాలు అందించడం జరుగుతుందని గేదెలు, ఆవులను కొనుగోలు చేసుకోవచ్చన్నారు. గేదె, ఆవు పాలను విధిగా జగనన్న పాలవెల్లువా కేంద్రాలకు పాడి రైతులు అందించాలన్నారు. గతంలో బ్యాంకుల నుంచి మాత్రమే రుణాలను అందించే వారని నేడు జగనన్న ప్రభుత్వంలో డీసీసీబీల ద్వారా రైతులకు రుణాలను అందించి వారిని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గుమ్మనంపాడు పశువైద్యాధికారి సాల్మన్సింగ్, స్వయం సహాయక బృందాల సభ్యులు, గోపాల్ మిత్ర నాగిరెడ్డి, మహిళా పాడి రైతులు పాల్గొన్నారు.

రజకులు రాజకీయంగా ముందుకు సాగాలి

విశాలాంధ్ర-అమరావతి : రజకులు రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారం కోసం, రాజకీయంగా రజకులందరూ చైతన్యం కావాలని కోరుతూ అక్టోబర్ 15న జరిగే రజక ఆత్మగౌరవ మహా సభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పాతపాటి అంజిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన అమరావతిలోని రజక కాలనీలో మండల వైసీపీ నాయకులు, గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ నెంబర్ వాడపర్తి శ్రీలత పుల్లారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రజకులందరికీ పార్టీలకతీ తంగా రాజకీయ ప్రాధాన్యత కావాలని చట్టసభల్లో రజకులు తమ గళాన్ని వినిపించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రజకులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో కనీసం ఆరు అసెంబ్లీ స్థానాలు రజకులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అన్ని రాజకీయ పార్టీలు రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని మాయ మాటలు చెప్పి ఎన్నికల తర్వాత ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. పార్టీలకు అతీతంగా రజకులను ఎవరు గుర్తించి ప్రాధాన్యత కల్పిస్తా రో వారికి అండగా రజక జాతి నిలుస్తుందని అంజిబాబు అన్నారు. రజక ఆత్మగౌరవ మహాసభకు అమరావతి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రజకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజక సంఘాల ఐక్యవేదిక గుంటూరు జిల్లా కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పైడా సాంబశివరావు, అమరావతి మండల రజకసంఘ నాయకులు ముసలమడుగు నాగేశ్వరరావు, గుంటకల శ్రీనివాసరావు, వాడపర్తి ఆంజనేయులు, పూరిపర్తి రామ కృష్ణ, తుమ్మపూడి వెంకయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, బలుసుపాటి కరిముల్లా, వెంకటేశ్వర్లు, నారాయణదాసు నరసింహారావు, కొప్పూరి సాయి, ముసలమడుగు రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ గ్రీవెన్స్ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాల్ లో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై వినతుల స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంపై ఎంప్లాయిస్ గ్రీవెన్స్‌ను జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం ఆధ్వర్యంలో ఆయన నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 15 మంది ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేశారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉద్యోగులు ఇచ్చిన అన్ని సమస్యలను సావిధానంగా విని సమస్యలను స్వీకరించారు. సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



విశాలాంధ్ర-రెంటచింతల : అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్క నిరుపేదకు అందించాలనే ఉద్దేశంతోనే గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమన్ని ఏర్పాటు చేయటం జరిగిందని పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం రెంటచింతల గ్రామంలో ఐదవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనికి విచ్చేసిన పీఆర్కేకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా తెలుసుకొవడమే కాక తక్షణ పరిష్కారం దిశగా అడుగులు వేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, మద్దిరాల కృష్ణారెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, పూజల రామయ్య, పేర్ల ముత్తయ్య, మోదుగు శ్రీనివాసరెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, పాముల సంపూర్ణమ్మ, అల్లం ప్రతాప్ రెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి, కొమ్మారెడ్డి మల్రెడ్డి, బద్దూరి బ్రహ్మారెడ్డి, పులి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ.. వైసీపీ ప్రభుత్వాన్ని దించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో పాటు జనసైనికులు సిద్ధంగా ఉన్నట్లు శుక్రవారం పర్చూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఆలా అనిల్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్రంలో టీడీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తునట్లు ఆలా తెలిపారు. మరోసారి వైసీపీని గెలిపిస్తే ఏపీ మరో బీహార్‌లాగా తయారవుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్ కోసం రానున్న ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పనున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్టానం జిల్లాలో ఎక్కడ నుండి పోటీ చేయమని ఆదేశిస్తే ఆ నియోజకవర్గం నుండి పోటీకి సిద్ధంగా ఉన్నానని ఆలా అనిల్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు.

బాబు కోసం...మేము సైతం అంటూ మహిళలు

విశాలాంధ్ర-పర్చూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా స్థానిక పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశానుసారం బాబుతో మేము సైతం అంటూ తెలుగు మహిళల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో మహిళలు పాల్గొన్నారు. బాబు అక్రమ అరెస్ట్‌పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండలంలోని తెలుగు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు రాజ్యాంగవిరుద్ధం

విశాలాంధ్ర-అద్దంకి : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు రాజ్యాంగ విరుద్ధమని జె.పంగులూరు మండల టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం అద్దంకిలో నల్ల కండువాలు వేసుకొని నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అక్రమాలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా నేరుగా ఆనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పోలీస్ వ్యవస్థను ఉపయోగించుకొని ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ పలు ఇబ్బందులకు గురి చేయడాన్ని సమాజం గమనిస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిపే హక్కును, భావ ప్రకటన స్వేచ్ఛను వైకాపా ప్రభుత్వం కాలరాస్తూ గృహ నిర్బంధాలు, అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అపహస్యపాలు చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: సమాజంలోని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి తెలిపారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. న్యాయమూర్తి శాంతి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ వాడకంను పూర్తిగా నిషేదించాలని సూచించారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న టెక్నాలజీని తమ అభివృద్ధికి మాత్రమే వాడుకోవాలని హితవు పలికారు. సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించాలని, పుస్తక పఠనం అలవర్చుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు నీటిని వృధా చేయరాదని అవగాహన కలిగించారు. ఓజోన్ పొరను కాపాడుకొనుటకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని న్యాయమూర్తి శాంతి తెలిపారు. సదస్సులో ప్రధానోపాధ్యాయులు కేడీవీ ప్రసాద్, టీచర్స్ పి.హనుమంతరావు, ఎం.హేమలత, ఎస్.నాగలక్ష్మి, విద్యార్థులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా పోస్ట్ కార్డు ఉద్యమం

విశాలాంధ్ర-అద్దంకి: రాజమండ్రి కేంద్ర కారాగారంలో అక్రమంగా నిర్బంధనకు గురైన చంద్రబాబుకు మద్దతుగా వినూత్నంగా నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు మేము సైతం చంద్రబాబుకు తోడుగా అంటూ శుక్రవారం అద్దంకి పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఇదిలా ఉండగా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ అద్దంకి పట్టణంలో తెదేపా శ్రేణులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి మూడో రోజుకు చేరాయి.

చంద్రబాబు కోసం మసీదులో ప్రార్థనలు

విశాలాంధ్ర - వేమూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ కేసులు నుంచి త్వరితగతిన బయటపడాలని ఆకాంక్షిస్తూ జంపని మసీదులో మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు ముస్లిం సోదరులతో కలిపి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఎటువంటి సంబంధం లేని కేసులో అక్రమంగా ఇరికించి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా నిజం గెలుస్తుందని చంద్రబాబు నాయుడుకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, షేక్ హనీఫ్, దండే సుబ్బారావు,కొడాలి వెంకట్రావు, పార్టీనాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు .

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంభశివరావు ఆదేశాల మేరకు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరస్ట్‌కు నిరసనగా యద్దనపూడి మండలంలో మూడవరోజు నిరాహార దీక్ష కొనసాగుతున్నది.సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కనపర్తి నాగేశ్వరరావు రాయపాటి సీతయ్య బుధ తారకరామారావు కే.వంశీకృష్ణ,కోయ సతీష్,ఈరపనేని వాసు,వజ్జ సుబ్బరామయ్య, మండల నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని పరీక్షా భవన్‌లో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163 వ జయంతిని పురస్కరించుకొని 56వ ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ షేక్ నజీర్ తెలిపారు.ఈ కార్యక్రమనికి ఇస్రో సైంటిస్ట్ చంద్రయాన్ 3 టీం మెంబర్ డాక్టర్ సి.హెచ్.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసినారు.జ్యోతి ప్రజ్వలనంతరం సి.హెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశోధన రంగంలో రాణించాలంటే ఆత్మవిశ్వాసం మెండుగా ఉండాలన్నారు.నేటి యువతరం పరిశోధనా రంగం వైపు పయనించి దేశం గర్వపడేలా సమాజ సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన హెక్సవేర్ టెక్నాలజీస్ రిక్రూట్మెంట్ హెడ్ సొగత్ సెన్ మాట్లాడుతూ నేటి సాంకేతిక విద్యార్థులు భావ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంపొందించుకుని, సాధికారకమైన ఆధునిక కంప్యూటర్ విజ్ఞానంపై మంచి పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను విద్యార్థులు స్ఫూర్తిగా చేసికొని సాంకేతిక రంగంలో రాణించి దేశ ప్రగతిని తోడ్పడాలని తెలిపారు. రామమోహనరావు, హరిపద్మప్రసాద్,రామకృష్ణ ,సుబ్బారావు షేక్ నజీర్,నిరంజన్‌బాబు,వివిధ విభాగపు అధిపతులు, అధ్యాపక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాబుపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : టీడీపీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలములోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బంగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవాలయంలో చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని ఆయన త్వరగా జైలు నుండి బయటకు రావాలని మండల నాయకులతో కలసి శుక్రవారం అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుట్ర,కుతంత్రంతో జైలు పంపించడం దారుణమన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యార్థం గ్రీవెన్స్ ఏర్పాటు: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇష్టంగా విధులు నిర్వహించడానికే ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ చేపట్టామని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా తీసుకొని ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌కు విశేష స్పందన లభించింది. పనిప్రాంతంలో ఉద్యోగులు సంతోషంతో ఇష్టంగా పనిచేయాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. ఆయా శాఖల్లోని అధికారులు తమ కింద పని చేసే వారిని ఇబ్బందులు పెట్టవద్దని ఆదేశించామన్నారు. వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాల ద్వారా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిధిలోని సమస్యలకు ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ ఎన్.ఎం.యు.ఏ.సంఘం ప్రతినిధులు కలెక్టర్ రంజిత్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,ఎన్.ఎం.యు.ఏ.సంఘాన్ని ఏపీ ఎన్జీవో మాదిరిగా గుర్తింపునిస్తూ జీఓ ఎం.ఎస్.నెంబర్ 96ను విడుదల చేసిందని కలెక్టర్ కు తెలిపారు.ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు 13 గుర్తింపు సంఘాలు ఉన్నాయని,ఆర్టీసీ ఉద్యోగుల సంఘాన్ని 14వ యూనియన్‌గా గుర్తించినట్లు కలెక్టర్‌కు వివరించారు. బాపట్ల జిల్లాలో 5000 మంది ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారని, వారికి సమస్యలుంటే పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు సి.హెచ్.శ్రీధర్,ఆర్టిసి ఎన్.ఎం.యు.ఏ సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.పూర్ణచంద్రరావు,జిల్లా కార్యదర్శి తులసి శ్రీనివాసరావు,జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు విజయలక్ష్మి, సంయుక్త కార్యదర్శి కె.సి రాజు, కోశాధికారి డి.ప్రవీణ్,పూర్ణ చంద్రరావు, రూతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర - యద్దనపూడి : అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూపర్వైజర్ సుజాత అన్నారు. మండలంలోని పోలూరు గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఎస్సీ కాలనీలోని ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్తహీనత లేకుండా ఉండేటట్లు తల్లులు పోషకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు, చిరుధాన్యాల వినియోగం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం కాపాడుకోవడానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఎన్.సురేంద్రదేవి,టి.సౌభాగ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యాభారతి విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపిక

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎన్ఆర్ పీ.ఎంహై స్కూల్‌లో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14,17 బాల బాలికల క్రీడల్లో చీరాల మండలం ఈపురుపాలెం విద్యాభారతి స్మార్ట్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. జిల్లా స్థాయిలో అండర్ 17 విభాగంలో జరుగనున్న క్రీడల్లో ఆడేందుకు ఎస్.అమర్నాథ్,ఎస్కే.సమీర్‌లు బాపట్ల జిల్లా వాలీబాల్ జట్టులో స్థానం దక్కించుకున్నారు. ఈ విద్యా భారతి స్మార్ట్ స్కూల్ డైరెక్టర్ ఎం.వాసవిచంద్రిక, స్కూల్ ప్రిన్సిపాల్ భరత్ జట్టులో ఎంపికైన విద్యార్థులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు మధుబాబుని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జీలు జి.పద్మావతి, జి.శ్రీకాంత్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వినాయక చవితి వేడుకలకు మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కపాడాలిని,బాపట్ల డి.ఎస్పి టి.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినాయక చవితి పందిళ్లకు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతులు తీసుకొని,వినాయక విగ్రహం కమిటీ సభ్యుల లిస్టు తప్పనిసరిగా పోలీస్ వారికి ఇవ్వాలన్నారు.వినాయక విగ్రహం వద్ద అశ్లీలనృత్యాలు పాటలు పెట్టరాదు.పందిళ్ళలో మైక్ పర్మిషన్ తీసుకోలన్నారు.మండపాల వద్ద మద్యంసేవించినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.వినాయకుడి నిమజ్జనానికి చిన్న పిల్లలను తీసుకు వెళ్ళకూడదు తెలిపారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నూతన పాలవర్గ సభ్యులమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని మార్కెట్ యార్డ్ చైర్మన్ పందరబోయిన బసవపున్నారావు అన్నారు.కూచినపూడి మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ మొదటి సమావేశంను శుక్రవారం నిజాంపట్నంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పందరబోయిన బసవపున్నారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు,వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు,జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్యల సహకారంతో మార్కెట్ యార్డ్ పరిధిలోని రైతులకు మెరుగైన సేవలను అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కట్టా పోలేరమ్మ, గంగుల వెంకట రత్న ప్రసాద్,మార్కెట్ యార్డ్ సెక్రటరీ, డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన కర్నూల్ వాసి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : సూర్యలంక బీచ్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను సూర్యలంక అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది,గజ ఈతగాళ్లు,కర్నూల్ జిల్లాకి చెందిన కె.పావని,ఇమే సి.బెళగల్ మండలం,కొత్తకోట గ్రామమని,పనుల నిమిత్తం హైదరాబాద్ వచ్చి ఉంటున్నట్లు తెలిపినారు. కుటుంబ సమస్యలతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో ఇంటి నుండి పారిపోయి సూర్యలంక సముద్రతీరానికి వచ్చినట్లు తెలిపారు.పోలీస్ సిబ్బంది అప్రమత్తత వలన మహిళ ప్రాణాలు నిలిచాయి.సూర్యలంక సముద్రతీరంలో యాత్రికుల రక్షణ కోసం పటిష్ట నిఘా ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీకి పలువురు యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్ స్థలాల పరిశీలన

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి, పెరలిపాడు, యరంవారిపాలెం, కట్టవాద, యజలి గ్రామాల్లోని మూసివేసిన సాల్వేషన్ ఆర్మీ అప్పర్ ప్రైమరీ స్కూల్స్ స్థానంలో మండల పరిషత్‌స్కూల్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఆయా గ్రామాలను సందర్శించి సేకరించిన స్థలాన్ని పరిశీలించిన ఆర్.డి.ఓ రవీంద్రర్,డిప్యూటీ డి.ఈ.ఓ జి.వెంకటేశ్వర్లు,ఎం.ఈ.ఓ ఎన్ విజయశ్రీ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వి.ఆం.ఓలు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-అద్దంకి : సమగ్ర సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధ్యమని బాపట్ల జిల్లా ఉప వ్యవసాయ సంచాలకులు విజయనిర్మల శుక్రవారం మండలంలోని కలవకూరు రైతు భరోసా కేంద్రం నందు ఆత్మ సౌజన్యంతో పంటలలో సస్యరక్షణ గురించి రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఓబయ్య మాట్లాడుతూ విత్తన శుద్ధి తప్పనిసరిగా పాటించాలన్నారు. వరిలో కేజీ విత్తనాలకు 5గ్రాముల సూడో మోనాస్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలని, వరిలో ఆకు చుట్టు పురుగు గమనించామని, నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 250 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. శాస్త్రవేత్త సురేఖ మాట్లాడుతూ భాస్వరం ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలన్నారు. మొక్కజొన్న, శనగ పంటలలో తీసుకోవల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఏడీఏ ధనరాజ్ మాట్లాడుతూ ప్రతి రైతు ఈపంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆర్‌బికెలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్‌రావు, ఏఈఓ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వినాయక పందిళ్లకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - చీరాల : వినాయక చవితి పండుగ పందిళ్లకు అనుమతులు తప్పనిసరని చీరాల డిఎస్పి అన్నారు.చీరాల కొత్తపేటలోని డీఎస్పీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని చీరాల సబ్‌డివిజన్ పరిధిలోని విగ్రహాలను ఏర్పాటు చేసే పందిళ్లకు సంబంధిత నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా విద్యుత్, ఫైర్ శాఖల అనుమతులతో పాటు పోలీస్ నిబంధనలను విధిగా పాటించాలన్నారు.విగ్రహానికి సంబంధించిన ఎత్తు,పొడవు,నిర్వహణ, కమిటీ వివరాలు పూర్తిగా అందజేయాలన్నారు.ప్రధానంగా విగ్రహాన్ని ఎన్నిరోజులు ఉంచుతారనేది స్పష్టంగా తెలపాలని సూచించారు.ఈ నిబంధనలను కచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరు

విశాలాంధ్ర - నిజాంపట్నం : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడి తీరుతామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు కె.వి.సుబ్బారావు అన్నారు.శుక్రవారం సాయంత్రం నిజాంపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలోని జింఖానా గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన అగ్రిగోల్డ్ శంఖారావ దీక్షకు వెళ్ళరాదు అంటూ నిజాంపట్నం పోలీసుల కె.వి. సుబ్బారావు,శ్రీనివాసరావు,రామకృష్ణలను ముందస్తు నోటీసులను జారీ చేసి అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన బాధితులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందారన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం సాగిస్తామని సుబ్బారావు హెచ్చరించారు.

పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

విశాలాంధ్ర - చీరాల : బాలికను అత్యాచారం చేసిన కేసులో నింధితుడికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతోపాటు రూ.5 వేల జరిమానాను విధించారని రెండో పట్టణ సీఐ సోమశేఖర్ తెలిపారు. సీఐ సోమశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఉజిలీపేటలో నివాసముంటున్న పదోతరగతి చదివే బాలికను గత సంవత్సరం నవంబర్ 22వతేదిన మధ్యాహ్నం పేరాలకు చెందిన గొర్రెముచ్చు చంద్రబాబు అనే వ్యక్తి బాలిక తల్లిదండ్రులు గొడవపడుతున్నారని చెప్పి నమ్మించి బాలికను స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని ఓ ఇంటిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి పరారయ్యాడు. అనంతరం విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు దీనిపై రెండో పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు ఉత్తర్వుల మేరకు పలు సెక్షన్లతోపాటు ఫోక్సో కేసుగా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. రాష్ట్ర డీజీపీ కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఫోక్సో కేసులను తీవ్ర నేరాలుగా పరిగణించి త్వరితగతిన ట్రయిల్‌ను పూర్తయ్యే విధంగా పర్యవేక్షించి నింధితుడికి శిక్షపడేలాగా ట్రయిల్ మానిటరింగ్ చేయాలని సీఐని జిల్లా ఎస్పీ ఆదేశించారు. సరైన సాక్షాధారాలతో కోర్టు ట్రయిల్ మానిటరింగ్ చేసి నేరం జరిగిన 10 నెలల్లో నింధితుడికి కఠిన కారాగారా జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న డీఎస్పీ ప్రసాదరావుతోపాటు సీఐ జి.సోమశేఖర్, ఎస్సై చంద్రావతి, ఏఎస్సై దశరథరామారావు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పీపీ వై.వెంకటేశ్వరరావును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు.

పోలీసు నిర్బంధంలో కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించిన నేపథ్యంలో చీరాలలో తెదేపా కార్యాలయం వద్ద నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. రోజూ రిలే నిరాహారదీక్షలు నాయకులు చేస్తున్నారు. దీనికి అధిక సంఖ్యలో కార్యకర్తల నుండి ఆదరణ లభిస్తున్నది. ఎం.ఎల్.సి పంచమర్తి అనూరాధ చీరాల నియోజకవర్గం సందర్శన సందర్భంగా పెద్ద యెత్తున మహిళానాయకురాళ్ళు దీక్షలో పాల్గొనడానికి సమాయత్తం అయ్యారు. వీరితోపాటు చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య, ఆయన తనయుడు ఎం.అమర్‌నాథ్, పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఇదే సమయంలో చీరాల పట్టణ,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు సోమశేఖర్, మల్లిఖార్జునరావు నేతృత్వంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది కొత్తపేటలో ఉన్న దీక్షా శిబిరానికి చేరుకుని బలవంతంగా కొండయ్యను,అదుపులోకి తీసుకుని ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. కొంతమంది మహిళలు దీక్షా శిబిరంలో రిలే నిరాహారదీక్షలు చేశారు.వారికి సాయంత్రం యువనేత అమర్‌నాథ్ నిమ్మ రసం ఇచ్చి నిరసన దీక్ష విరమంపజేశారు.పోలీసుల నిర్బంధ కాండతో తెదేపా కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

మానసిక ప్రశాంతతతో బాధలు మాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీక్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా మండలంలోని ఈపూరుపాలెం జెడ్.పి బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో పాల్గొన్న డాక్టర్ .పి.సందీప్,డాక్టర్.ఎస్.కొండలరావు,డాక్టర్.బాబూరావులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి 8లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.ప్రతి 40 సెకండ్లకు ఒకరు ఆత్మహత్య చేసుకొంటున్నారని,ప్రపంచంలో భారతదేశం ఆత్మహత్యలలో మూడవ స్థానంలో వున్నదని తెలిపారు.విద్యార్థులు చక్కగా చదువుకొని,మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతముగా చదువుకోవాలి అని సూచించారు. ఏవైనా బాధలు వుంటే శ్రేయోభిలాషులకు తెలిపి మానసిక ప్రశాంతత పొందితే బాధలు మాయం అవుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ,డి.వి.సురేష్,జి.వై.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య భావనలు రక్షించుకోవాలి

విశాలాంధ్ర - చీరాల : దేశంలో నానాటికి దిగజారిపోతున్న ప్రజాస్వామ్య భావనాలను,మౌళిక లక్షణాలను పరిరక్షించుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. చీరాలలోని సీనియర్ సిటీజన్స్ కార్యాలయంలో అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన పారిశ్రామిక విప్లవం తరువాత ఇంగ్లాండ్,అమెరికా లాంటి దేశాలలో ప్రజాస్వామ్య తాత్విక భావనలు పెరిగిపోయాయన్నారు.ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ,సమానత్వం, అందరు సమానమే అనే భావన ఉందని,ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉందన్నారు. భారత రాజ్యాంగం ఏర్పడిన తరువాత ఎన్నో విజయాలు, కొన్ని అపజయాలు ఎదుర్కొన్నామని,రాష్ట్ర ప్రజలందరు ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో గాదె హరిహరరావు,జయరామిరెడ్డి,మిరియాల శివబాబు, చరణ్ దాస్,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ అక్రమం

విశాలాంధ్ర - మార్టూరు : తెదేపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా రెస్ట్ చేసి రాజమండ్రి జైలులో రిమాండ్ ఉంచిన ఘటనకు నిరసిస్తూ శుక్రవారం మార్టూరులో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అధికార వైసీపీ పారీ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపాహస్యం చేస్తుందని విమర్శించారు.మూడు దఫాలు ముఖ్యమంత్రి 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మచ్చలేని నాయకుడి పై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు ముఖ్యమంత్రి జగన్‌కు ఇది సరైన పద్ధతి కాదంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తొండపు ఆదినారాయణ (బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు), తాటి నాగేశ్వరరావు మార్టూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కామినేని జనార్ధన్ తెలుగుదేశం పార్టీ మార్టూరు పట్టణ అధ్యక్షులు,కమ్మ శివ నాగేశ్వరావు, భుజంగరావు,సూర్య నాయక్, గొట్టిపాటి వెంకట్రావు,రామకృష్ణ,బాబు నాయక్, వెంకటేశ్వర్లు, కొత్తపల్లి దేవదాసు, పునకూరి బ్రహ్మానందం, తుమ్మల వెంకట్రావు, గాలి మోషే, పల్లెపాటి విజయ్, బండి చంద్రారావు, తదితురులకు నిమ్మరసం ఇచ్చి రిలే దీక్షను విరమించారు.

కౌలు రైతులు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండల స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం వ్యసాయ అధికారి కార్యాలయంలో జరిగింది. చీరాల మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ కార్డులు కలిగి ఉన్న కౌలు రైతులకు బ్యాంకులు ద్వారా పంట రుణాలు ఇప్పించేందుకు బ్యాంకర్లతో మాట్లాడినట్లు,వారు సానుకులతను వ్యక్తం చేసినట్లు తెలిపారు.అధికారుల వద్ద పంట నమోదు చేసుకోవాలన్నారు.చీరాలమండల వ్యవసాయ అధికారిణి ఐ సుమతి, నీటిపారుదల ఏ.ఈ పవన్, సభ్యులు గవిని యానాది రావు, లేళ్ల మోషే,గండూరి వెంకట్రావు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నూతన అధ్యక్షులు వీరే..

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణం, బాపట్ల మండలం, కర్లపాలెం, పిట్టలవాని పాలెం నూతన అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల పట్టణ అధ్యక్షుడిగా కాగిత సుధీర్ బాబు, బాపట్ల మండల అధ్యక్షుడిగా కోకి రాఘవరెడ్డి, కర్లపాలెం మండల అధ్యక్షుడిగా ఎల్లావుల ఏడుకొండలు, పిట్టలవారిపాలెం మండల అధ్యక్షుడిగా ఉయ్యూరు లీలా శ్రీనివాస్ రెడ్డిలను నియమించింది.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

సీపీఐ నాయకుల అరెస్టు

విశాలాంధ్ర-రేపల్లె : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపుమేరకు విజయవాడలో నిర్వహించ తలపెట్టిన శంఖారావ దీక్షకు ప్రభుత్వ అనుమతులు లేవంటూ పోలీసులతో ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం దుర్మార్గమని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరియా కన్వీనర్ బాలాజీ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలోని జింఖానా గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన అగ్రిగోల్డ్ శంఖారావ దీక్షకు వెళ్ళరాదు అంటూ గురువారం మధ్యాహ్నం భట్టిప్రోలు పోలీసులు తనతో పాటు సిపిఐ వేమూరు నియోజకవర్గం కార్యదర్శి బందారు శ్రీనివాసరావు,ఎఐటియుసి కార్యదర్శి దాసరి నాంచారయ్యలకు ముందస్తు నోటీసులను జారీ చేసి అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం సాగిస్తామని పోలీసుల అరెస్టులతో తమ ఉద్యమాలను అణచివేయాలనుకోవడం అవివేకమని ఆయన అన్నారు.

జీవరాశి మనుగడకు ఓజోన్ పొర కీలకం

విశాలాంధ్ర - చీరాల : మానవ చర్యలే ప్రకృతిని అధికంగా నష్టపరుస్తున్న నేటి ఆధునిక కాలంలో మనం చేసే ప్రతి పనీ పర్యావరణాన్ని ప్రభావితం చేస్తుందనే స్పృహ అందరిలో ఉండాలని పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఒంగోలుశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా పలు పర్యావరణ హిత పనులని ఆచరించాలన్నారు. వీలైనంతవరకూ సేంద్రియ ఉత్పత్తులు, పర్యావరణ హిత వస్తువులను కొనాలన్నారు. పాలిథిన్ కవర్ల, వాటర్ బాటిళ్ళు, రసాయనిక ఎరువులు తగ్గించాలన్నారు.కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ ప్రతినిధులు శవనం చంద్రారెడ్డి శ్రీరామమూర్తి,జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర - బల్లికురవ : అంతర్జాతీయ ఖ్యాతి గడించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవాన్ని ఇంజనీర్స్ డేగా సెప్టెంబర్ 15 నిర్వహించుకోవడం భారతదేశానికి గర్వకారణమని భావిభారతీయ ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఎంపీడీవో సి.హెచ్ కృష్ణ అన్నారు. శుక్రవారం ఇంజనీర్స్ డే సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు మాట్లాడుతూ 1912 నుండి 1919 వరకు మైసూర్ సంస్థానంలో దివాన్‌గా పనిచేసిన విశ్వేశ్వరయ్య ఇంజనీరుగా అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించారన్నారు. భావి భారత ఇంజనీర్లు కృషి పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, సర్వ శిక్షణ అభియన్ ఏ.ఈలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, బల్లికురవ మండల జెసిఎస్ ఇన్చార్జి టి.నరేష్ మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయం

విశాలాంధ్ర - రేపల్లె : జగనన్న నాలుగు ఏళ్ళ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు.శుక్రవారం మండలంలోని చోడయపాలెం సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు,జిల్లా పరిషత్ సభ్యులు బొర్రా లక్ష్మీశ్రీనివాసరావు, మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల,మేడికొండ సుధాకర్, చంద్రహాసన రావు, మండల పార్టీ అధ్యక్షులు గాదె వెంకయ్యబాబు, గ్రామ సర్పంచ్ మాతంగి రవి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరు

విశాలాంధ్ర - నిజాంపట్నం : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడి తీరుతామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు కె.వి.సుబ్బారావు అన్నారు.శుక్రవారం సాయంత్రం నిజాంపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలోని జింఖానా గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన అగ్రిగోల్డ్ శంఖారావ దీక్షకు వెళ్ళరాదు అంటూ నిజాంపట్నం పోలీసుల కె.వి. సుబ్బారావు,శ్రీనివాసరావు,రామకృష్ణలను ముందస్తు నోటీసులను జారీ చేసి అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన బాధితులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం సాగిస్తామని సుబ్బారావు హెచ్చరించారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై కేసులు

విశాలాంధ్ర - కొల్లూరు : అక్రమంగా రాజకీయ కక్షతో అరెస్టు చేసిన టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బెయిల్ పై వచ్చేదాకా పార్టీ శ్రేణులు ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు,నక్కా ఆనందబాబు, పత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు.చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం కొల్లూరులో పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు,ప్రత్తిపాటి పుల్లారావు సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్నారు.కొల్లూరు మండల మాజీ ఎంపీపీ టిడిపి తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధన ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో జనసేన కలిసి పనిచేస్తుందని ఎన్నికల్లో రెండు పార్టీలు పోటీ చేస్తాయని తెలపడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, మైనేని మురళీ కృష్ణ, తోనుగుంట సాయిబాబా పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

యడవల్లి వెంకట నాగేశ్వరమ్మ, భర్త రామస్వామి అను నేను బాపట్ల జిల్లా నగరం మండలం పెదపల్లి గ్రామం నివాసినైయున్నాను. అయితే పెదపల్లి నుంచి పిట్టలవానిపాలెం ఆటోలో వెళ్ళి జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యలో డాక్యుమెంట్ పోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. **డాక్యుమెంట్ నెం. 280/1986, సర్వే నెంబరు: 374/2ఎ.** ఎవరికైనా దొరికిన యెడల సెల్ : **9603568762** నెంబర్‌కు తెలియజేయగలరు.